క్లుప్తంగా

క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించండి



వెదురుకుప్పంలో అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ షణ్మోహన్

వెదురుకుప్పం: ఓటర్ల జాబితాకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ అన్నారు. మంగళవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని వెదురుకుప్పం, శ్రీరంగరాజపురం, పెనుమూరు మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాకు సంబంధించి అందిన ఫారం 6, 7, 8 క్లెయిమ్‌లను నిర్ణీత గడువులోపు నియమ నిబంధనల మేరకు పరిష్కరించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పూర్తిగా బీఎల్‌ఓలు పరిశీలించి పరిష్కరించాలన్నారు. వచ్చిన ఫార్మ్‌లను ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్డీఓ సుజన, తహసీల్దార్లు ఉన్నారు.

డాక్టరేట్ ప్రదానం



పుత్తూరు: వడమాలపేట మండలం కేఆర్ కొటాల గ్రామానికి చెందిన ఎం.రాజస్వీదేవికి శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మంగళవారం డాక్టరేట్ ప్రదానం చేసింది. అప్లైడ్ మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ విభాగంలో ప్రొఫెసర్ పి.సువర్ణలతదేవి, ఎస్వీయూ ప్రొఫెసర్ సి.హెచ్.అప్పారావు సంయుక్త ఆధ్వర్యంలో ఎవాల్యేషన్ ఆఫ్ యాంటీ హైపర్ గ్లైసిమిక్ యాక్టివిటీ ఆఫ్ కమ్మెలినా బెంగాలెన్సిస్ అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించినందుకు డాక్టరేట్ లభించింది.

ఆరోగ్య కేంద్రాల్లో తనిఖీలు



తూగుండ్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డాక్టర్ ప్రభావతి

గంగాధర నెల్లూరు: మండలంలోని గంగాధర నెల్లూరు, తూగుండ్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతి ఆకస్మికంగా తనిఖీలు చేశారు . ఈ సందర్భంగా ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని అన్ని రికార్డులను తనిఖీ చేసి తగిన సూచనలు చేశారు. జగనన్న ఆరోగ్యశ్రీ రెఫెరల్ కేసులకు ఈ నెలలో పూర్తి చికిత్సలు, ఆపరేషన్లు పూర్తి చేయించి ఫాలోఅప్ చేయాలని సూచించారు. ఆరోగ్య కార్యక్రమాలన్నింటిని ఎప్పటికప్పుడు అప్డేట్ చేయిస్తూ సూపర్‌వైజర్లు మానిటర్ చేయాలని తెలిపారు. తూగుండ్రం, గంగాధర నెల్లూరు పీహెచ్‌సీల డాక్టర్లు ప్రశాంత్, దుర్గా దేవి, ప్రవీణ్, డాక్టర్ శిరీష , సీహెచ్‌వో శ్రీనివాసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జీవవైవిధ్య పరిరక్షణ.. మానవాళికి రక్షణ



అవగాహన కల్పిస్తున్న సుధాకర్

కార్వేటినగరం(పెనుమూరు): జీవవైవిధ్య పరిరక్షణ.. మానవాళికి రక్షణ అని జిల్లా పర్యావరణ కమిటీ సభ్యుడు జే.సుధాకర్ తెలిపారు. మంగళవారం కత్తెరపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పర్యావరణ పరిపక్షణ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జీవవైవిధ్యం పర్యావరణ పరిరక్షణ వాటికి సంబంధించిన బ్యానర్లు ప్రదర్శించారు. ఎంఈఓ మనోజ్‌కుమార్, హెచ్ఎం హేమారెడ్డి, టీచర్లు వాసుదేవరెడ్డి, రవిచంద్రారెడ్డి, విశ్వనాథ, సత్యవతి, సుదర్శనరాజు, సుజల, భీమారావు, చలపతిరావు, శ్రీనివాసులు, మధు, తిరుమలేశం, రవి, మోహన్, మురళి, హరి పాల్గొన్నారు.

కులగణన పక్కాగా చేపట్టాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ మోహన్‌కృష్ణ

కార్వేటినగరం: సమగ్ర కులగణన ద్వారా అన్ని వర్గాల అభ్యున్నతికి బాటలు వేయాలన్న తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపీడీఓ మోహన్‌కృష్ణ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యలయంలో పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 తేదీ నుంచి అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న గ్రామాల్లో వారం రోజులపాటు కులగణన కార్యక్రమం పక్కాగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. సర్వే ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు ఒకే మొబైల్ ఫోన్ వినియోగించాలన్నారు. మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

శాశ్వత సంక్షేమానికి జగనన్నే రావాలి



పుత్తూరు : సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు జయప్రకాష్, శంకర్



ఎస్వీ పురంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరు: ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి? అంటే ప్రజలందరి ఆనందం కోసమని మున్సిపల్ చైర్మన్ ఏ.హరి అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 14, 16 వార్డులకు సంబంధించిన ఎన్జీఓ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సచివాలయ పరిధిలో ప్రజలకు చేకూరిన సంక్షేమ లబ్ధి వివరాల బోర్డును ప్రారంభించారు. పట్టణంలోని నగరం రోడ్డు కూడలిలో పార్టీ జెండాను ఎగుర వేశారు. సందర్భంగా హరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ సంతోషం శాశ్వతం కావాలంటే ఏపీకి జగనన్న మళ్లీ సీఎం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు మోసపూరిత వాగ్దానాలను గుప్పిస్తున్నారని ఆరోపించారు. ఇందుకు పచ్చమీడియా పనికట్టుకొని ప్రచారం నిర్వహిస్తోందన్నారు. గతంలో తాము చేసిన మంచిని చెప్పి ఓట్లు అడిగే స్థితిలో టీడీపీ లేదని, అందుకే అసత్య ప్రచారాలతో ప్రజల ముందుకు వస్తోందని ఆరోపించారు. వీటిని వైఎస్సార్‌సీపీ శ్రేణులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ఇందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు తమవంతు పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు జయప్రకాష్, శంకర్, డీఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఎల్ఓ దిలీప్, కౌన్సిలర్లు ఏకాంబరం, బాలాజీ, నరసింహ, వైఎస్సార్‌సీపీ నాయకులు కార్తికేయన్, షకీలా, మునిరత్నం, ఈశ్వరయ్యయాదవ్, చిన్నా, లారీమోహన్, రమేష్, మురళీరాజు, కుమార్‌రెడ్డి, ఏకాంబరం, మురళీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జనం బాగు కోసం జగనన్న రావాలి

పుత్తూరు: జనం బాగు కోసం జగనన్న రావాలని పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సోదరుడు, వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం వడమాలపేట మండలం ఎస్వీపురం సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన ముందుగా గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం సచివాలయ ఆవరణలో సంక్షేమ లబ్ధిని బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రజలందరూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ సంతోషం ఇలాగే కొనసాగాలంటే ఏపీకి జగనన్న మళ్లీ సీఎం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం ఎస్వీపురంలోనే పల్లెనిద్ర చేశారు. వైస్ ఎంపీపీ ఉపేంద్రరాజు, నాయకులు దొరస్వామి, సబ్రమణ్యంరెడ్డి, యాదవేంద్రరెడ్డి, సుధీర్‌రెడ్డి, మధు, రవి, వాసు, రాజశేఖర్, ఉమాపతి, నందయ్య, కిరణ్‌కుమార్, సుధాకర్ రెడ్డి, నవీన్, రమేష్, గిరీష్, రాజేంద్ర, సురేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయం



సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి ఆర్కే రోజా

నగరి : అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం పేదవాడి చెంతకు పారదర్శకంగా అందుతోందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. మంగళవారం విజయపురం మండలం కళియంబాకం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటి వద్ద మంత్రికి ఆత్మీయ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా మంత్రి ఆర్కేరోజా మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కుల, మత, పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలను అందజేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. 95 శాతం హామీలను అమలు చేసిన ఏకైక సీఎం జగనన్నేనని అన్నారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారుల వద్దకే వెళ్లాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాలను ప్రవేశపెట్టిందన్నారు. సంక్షేమ పథకాల లబ్ధితో ప్రతి ఇంటి ఆనందాలు వెల్లివిరుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జమున, వైస్ ఎంపీపీ మంజుబాలాజీ, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీటీసీ సభ్యుడు రాజగోపాల్‌యాదవ్, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, శ్రీరాములు రెడ్డి, నాయకులు గుణశేఖర్ రెడ్డి, రామరాజ్, విజయ్, బాబు, కృపా, గృహసారథులు, నాయకులు పాల్గొన్నారు.



మంత్రి పల్లెనిద్ర

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నగరి నియోజకవర్గం, విజయపురం మండలం, కళియంబాకం గ్రామ సచివాలయంలో పల్లెనిద్ర చేస్తున్న మంత్రి ఆర్కే రోజా - నగరి

విద్యార్థుల సంఖ్య పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ విజయకుమార్

కార్వేటినగరం: ప్రతి పాఠశాలలోనూ విద్యాప్రణాళికలో భాగంగా విద్యార్థుల సంఖ్యను పెంచాలని మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మార్సీ భవనంలో 2024–25 సంవత్సరానికి సంబంధించిన ఆవాస ప్రాంతాలు, అభివృద్ధి ప్రణాళికపై ఉపాధ్యాయులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల ఆవాస ప్రాంతాల్లో గల 5 నుంచి 18 సంవత్సరాల విద్యార్థుల వివరాలను సమోదు చేయాలన్నారు. అలాగే విద్యార్థుల్లో విద్యానైపుణ్యాలను పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులు మంచి సద్భావన వాతావరణం కలిగి ఉండేలా ఉపాధ్యాయులు అనేక అంశాలను పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలకు సంబంధించిన ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం ఎంఈఓ–2 మనోజ్‌కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి ప్రణాళికను పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

జోసెఫ్ కుటుంబానికి డిప్యూటీ సీఎం పరామర్శ



పాలసముద్రం: మండలంలోని దీనబంధుపురంలో మంగళవారం వైఎస్ఆర్ సీపీ నాయకుడు జోసెఫ్ ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి పార్టీ కార్యకర్తలతో కలసి అతని మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఆయన వెంట జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్, పార్టీ నాయకులు ఉన్నారు.

బాలల హక్కులను పరిరక్షిద్దాం

పాలసముద్రం: సమాజంలోని అన్ని వర్గాల వారు సమష్టిగా పనిచేసి బాలల హక్కులను పరిరక్షిద్దామని వినియోగదారుల సంఘ జిల్లా అధ్యక్షుడు సింధూర్ రవి పిలుపునిచ్చారు. మంగళవారం ఆముదాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా రూరల్ యాక్షన్ ఫర్ సోషియల్ సర్వీస్ సంస్థ ప్రధాన కార్యదర్శి పావులూరు చిట్టిబాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన సింధూర్ రవి మాట్లాడుతూ బాలికల అక్రమ రవాణాను నిలువరించే క్రమంలో సమన్వయంగా పనిచేయాలన్నారు. దేవరాజు, రూరల్ యాక్షన్ సంస్థ ట్యూషన్ టీచర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోదండరామస్వామి ఆలయ అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న యశోద రెడ్డి

పెనుమూరు(కార్వేటినగరం): మండల కేంద్రంలోని శ్రీకోదండరామ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వైఎస్ఆర్ సీపీ గంగాధరనెల్లూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోదరెడ్డి అన్నారు. మంగళవారం పెనుమూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వెల్లడించారు. ఆమె మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించనున్న కల్యాణ మండపం భూమి పూజ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తామని చెప్పినట్లు తెలిపారు. దీంతో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆధ్వర్యంలో రూ.1.42 కోట్లు మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ విజయకుమార్ రెడ్డి, ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు దాము, జిల్లా కార్యవర్గ సభ్యులు దూదిమోహన్, నాయకులు నీలా పండరినాథ్, దుర్గారెడ్డి, కడియాల మహేష్, మునిరాజ, హరికృష్ణ, పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా కోయిళ్ ఆళ్వార్ తిరుమంజనం



కోయిళ్ ఆళ్వార్ తిరుమంజనంలో అర్చకులు

నగరి : పట్టణ పరిధిలో టీటీడీ ఆధీనంలోని భూనీలా సమేత శ్రీకరియామాణిక్యస్వామి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈనెల 26,27 తేదీల్లో ఆలయంలో పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. అంతకు ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. మంగళవారం వేకువజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంనిర్వహించారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీ గడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు.

సంక్షేమం.. అభివృద్ధి జగనన్నకే సాధ్యం



నింద్ర : కావునూరులో పథకాల బోర్డు ఆవిష్కరణ



కార్వేటినగరం : సంక్షేమ పథకాలను వివరిస్తున్న నాయకులు

నింద్ర: రాష్ట్రంలో అన్ని వర్గాలకూ మేలు చేకూరాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని ఎంపీపీ దీప అన్నారు. మంగళవారం మండలంలోని కావునూరు గ్రామంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు తెలియజేసేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు, అన్ని వర్గాల అభ్యున్నతికి పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్నసకే సాధ్యమని పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే పాలనను తీసుకొచ్చారని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను, సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించారు. ఎంపీడీఓ అరుణ, వైస్ ఎంపీపీ శుభ, సచివాలయ మండల కన్వీనర్ బాబురెడ్డి, ఎంపీటీసీ విజేష్, కో– ఆప్షన్ సభ్యుడు అనిల్, సింగిల్ విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, రామచంద్రయ్య, రామచంద్రారెడ్డి, గిరి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వేణురాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే సాధికారత

కార్వేటినగరం: సామాజిక సాధికారతను ఆచరణలో చూపిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శేఖర్‌రాజు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గాజంకి సచివాలయంలో ఏపీకీ జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సర్పంచ్‌లు హరోహరరెడ్డి, చిన్నబ్బరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి గ్రామాల్లో విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. సీఎం అందించిన సంక్షేమాలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, రానున్న ఎన్నికల్లో తిరిగి జగనన్నకు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అలాగే వైఎస్ఆర్ సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గాజంకి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, గతంలో చంద్రబాబు నాయుడు చేసిన మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పురంధర్, మాజీ ఎంపీటీసీ మురగయ్య, రాజారెడ్డి, వైస్ సర్పంచ్ దొరస్వామి, దాము పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే..

పెనుమూరు(కార్వేటినగరం): సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే జగనన్నే సీఎం కావాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నమరెడ్డికండ్రిగ సచివాలయ పరిధిలో ఏపీకీ జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సర్పంచ్ సులోచనారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన ప్రతి పథకం క్యాలెండర్ ప్రకారం లబ్ధిదారులకు అందిందన్నారు. పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, చంద్రబాబు చేసిన మోసాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఎస్సీసెల్ దాము, యూత్ అధ్యక్షుడు నవీన్‌కుమార్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దూదిమోహన్, బీసీ సెల్ పండరినాథ్, దుర్గారెడ్డి, రాజారెడ్డి, నరసింహారెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి జగనన్నే కావాలి

శ్రీరంగరాజపురం: పేదల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం ముఖ్యమంత్రిగా ఉండాలని, అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల అధ్యక్షుడు మణి అన్నారు. మండలంలోని పద్మపురంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో కరువు విలయతాండవం చేసిందని అన్నారు. సంక్షేమానికి చిరునామా జగనన్న అయితే కరువు, అవినీతికి చిరునామా చంద్రబాబు అని అన్నారు. సచివాలయంలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డులను ప్రారంభించి, జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్‌నాయుడు, ఎంపీటీసీ లక్ష్మి, తహసీల్దార్ బెన్నూరాజు, ఎంపీడీఓ కృష్ణయ్య, నాయకులు జనార్దన్, బాలకృష్ణయాదవ్, మురగేష్, దామునాయుడు, రాజేంద్ర, జయ తదితరులు పాల్గొన్నారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం: రాష్ట్రంలో సంక్షేమం– అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి కావాలని జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్ తెలిపారు. మంగళవారం తిరుమలరాజుపురంలో సర్పంచ్ జీవిత, ఎంపీటీసీ కుప్పమ్మ ఆధ్వర్యంలో ఏపీకీ జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయంలో ప్రభుత్వం సంక్షేమ బోర్డుని ప్రదర్శించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు షణ్ముగరెడ్డి, నరసరాజు, జేసీఎస్ కన్వీనర్ వేణు, భాస్కర్, వాసురాజు, కుట్టి, ఎంపీటీసీ గోవిందరాజ్, మండల విస్తరణాధికారి రమేష్, నాయకులు పాల్గొన్నారు.

జీడీ నెల్లూరులో..

గంగాధర నెల్లూరు: మండలంలోని ముక్కలతూరు గ్రామ సచివాలయంలో సర్పంచ్ అనీలా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ఇంచార్జ్ ఎంపీడీవో సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనీలా మాట్లాడుతూ సీఎం జగనన్న పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు నవరత్నాలను 99 శాతం నెరవేర్చారని అన్నారు. అనంతరం సచివాలయంలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించి, పార్టీ జెండా ఎగుర వేశారు. ఇంచార్జ్ ఎంపీడీవో సుధాకర్, ఈవోపీఆర్డీ రాఘవేంద్ర రాజు, జేసీఎస్ మండల క న్వీనర్ వెంకటేష్ రెడ్డి, నాయకులు సచివాలయ క న్వీనర్‌లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జన సంక్షేమానికి జగనన్నే కావాలి

వెదురుకుప్పం: జన సంక్షేమానికి జగనన్నే కావాలని వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొమరగుంట గ్రామంలో రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా వర్గవైషమ్యాలను పక్కన పెట్టి కేవలం అర్హతే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు చెప్పారు. అన్ని వర్గాలకు మేలు చేస్తున్న జగనన్నను కాదని మోసం చేసే వారిని నమ్మవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



పెనుమూరు : పథకాలను వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



డిస్‌ప్లే బోర్డు ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు



పాలసముద్రం: పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న సర్పంచ్ జీవిత



గంగాధర నెల్లూరు: పథకాల బోర్డు ఆవిష్కరణ



కొమరగుంటలో వలంటీర్లకు కిట్లు అందజేస్తున్న నాయకులు


పాఠశాలల సమగ్ర సమాచారాన్ని తెలపండి



మాట్లాడుతున్న ఎంఈఓ గిరిజ

పాలసముద్రం: యుడైస్ ప్లస్ 2024, 25 సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్ సమాచారం పొందుపరిచేందుకు పాఠశాలల నుంచి సమాచారాన్ని సమగ్రంగా అందించాలని ఎంఈఓ గిరిజ తెలిపారు. మంగళవారం ఎమ్మార్సీ భవనంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎంలతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాలలకు కావాల్సిన వసతులు, ఉన్న వనరులలో ఏయే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలనే దానిపై విద్యా కమిటీలతో సమావేశం నిర్వహించాలన్నారు. సీఆర్పీ శరవణన్, హెచ్ఎంలు పాల్గొన్నారు.

వాతావరణ మార్పులతోనే జ్వరాలు



థర్మల్ గన్స్, పల్స్‌ఆక్సీ మీటర్లు అందజేస్తున్న డాక్టర్ రవిరాజు

నగరి : జిల్లాలో వాతావరణ మార్పుల కారణంగానే ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని జిల్లా టీకా అధికారి డాక్టర్ రవిరాజు తెలిపారు. మంగళవారం నగరి ఏరియా ఆస్పత్రిని, అర్బన్ హెల్త్ సెంటర్‌కు థర్మల్ గన్స్, పల్స్‌ఆక్సీ మీటర్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వస్తున్నవి వైరల్ జ్వరాలే అని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అప్పుడప్పుడూ డెంగీ, టైఫాయిడ్, మలేరియా కేసులు నమోదవుతున్నాయని వెల్లడించారు. దోమల వ్యాప్తిని అరికడితే జ్వరాలను నియంత్రించవచ్చని సూచించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో పరీక్షలు చేయించుకుంటే డెంగీ వచ్చినట్లు తెలిసినా, ప్రభుత్వ ఆస్పత్రులో టెస్ట్ చేయించుకున్న తర్వాతే నిర్ధారించుకోవాలని కోరారు. జ్వరం తగ్గకుంటే తప్పనిసరిగా రక్త పరీక్షలు చేయించుకోవాలని స్పష్టం చేశారు. జ్వరం వచ్చి తగ్గిన వారికి దగ్గు కొన్నాళ్లపాటు ఉంటుందని, మందులు వాడితే సరిపోతుందని వివరించారు. సూపరింటెండెంట్ ప్రభావతి, ఆస్పత్రి కమిటీ డైరెక్టర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.